


నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
సోమవారం
8-4-2024
పేజీలు 6
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం




## విశాఖ ఎంపి టికెట్‌పై
# కమలనాధుల 'లొల్లి'

**శ్రీ భరత్ అభ్యర్థిత్వాన్ని ఇప్పటికే ప్రకటించిన టీడీపీ**
**జీవీఎల్ కే కేటాయించాలంటూ ఓవర్గం పట్టు**
**'దేశం' నిర్ణయంపై ఉత్కంఠ**

మల్లవరపు శ్రీనివాసరావు
సూర్య ఉత్తరాంధ్ర ప్రధాన ప్రతినిధి,



రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల మాదిరిగానే సార్వత్రిక ఎన్నికల వేడి కూడా పెరిగిపోతోంది. అధికార పక్షం, ప్రధాన ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. వాటిని తలదన్నేలా కూటమిలో సీట్ల సర్దుబాటు వ్యవహారాలకు సంబంధించి రోజుకో వివాదం తెరపైకొస్తుండడంతో ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం సతమతమవుతోంది. సుదీర్ఘ కాలం పాటు సాగిన సీట్ల సర్దుబాట్ల సిగపట్లు అనంతరం తెలుగుదేశం పార్టీ చేజిక్కించుకున్న విశాఖ పార్లమెంటు సీటును సినీ నటుడు నందమూరి బాలకృష్ణ రెండవ అల్లుడు, గీతం విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎంపి ఎంవివిఎస్ మూర్తి మనవడు శ్రీభరత్‌కు అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో శ్రీభరత్ ఎన్నికల గోదాలో దిగి ప్రచారాన్ని ప్రారంభించారు. అంతవరకూ భాగానే ఉంది. అయితే పూర్వం బీజేపీ, టీడీపీల పొత్తుల నేపథ్యంలో విశాఖ ఎంపి సీటును బీజేపీ దక్కించుకుంది. ఆ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయఢంకా మోగించారు కూడా. ఈ పర్యాయం కూడా అదే విధంగా విశాఖ ఎంపి సీటును దక్కించుకోవచ్చు, సునాయసనంగా ఎన్నికల్లో విజయం సాధించవచ్చన్న మిగతా 2లో



# సీఎం కాదతను... ఓ సారా వ్యాపారి

**- అనకాపల్లిలో వారాహి విజయభేరి సభ- హాజరైన పవన్ కల్యాణ్**
**- అనకాపలి అంటే ఇప్పుడు కోడిగుడ్డు గుర్తుకువస్తోందని వ్యంగ్యం - రాష్ట్రం కోసం**
**-జనసేన పార్టీ త్యాగం చేసిందని వెల్లడి - ఒక్క తప్పు కూడా జరగకూడదన్న**
**ఉద్దేశంతో మూడు పార్టీలు కలిశాయని స్పష్టీకరణ**

అనకాపల్లి ఏప్రిల్ 7 మేజర్‌న్యూస్:జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇవాళ అనకాపల్లిలో వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, అనకాపల్లి అంటే ఒకప్పుడు బెల్లం గుర్తుకువచ్చేదని, కానీ ఇప్పుడు కోడిగుడ్డు గుర్తుకువస్తోందని వ్యంగ్యం ప్రదర్శించారు. ఇవాళ జనసేన పార్టీ నిజంగా త్యాగం చేసిందని, ప్రజలందరి అభిమానం తమకే లభించాలని ప్రతి పార్టీకి ఓ స్వార్థం ఉంటుందని, అయితే జనసేన ఆ పరిస్థితిని అధిగమించి రాష్ట్రం బాగుండాలని సీట్ల సర్దుబాటుకు ముందుకు వచ్చానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.ఒక్క తప్పు కూడా జరగకూడదన్న ఉద్దేశంతో మూడు పార్టీలు కలిశాయని వివరించారు. రాజకీయ పార్టీని నడపడం అంటే సులభమేమీ కాదని అన్నారు. తన ఒక్కడి ప్రయోజనాల కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, ప్రజల భవిష్యత్తు బాగుండాలనే తాను పార్టీ పెట్టానని వివరించారు. మంత్రి పదవి మాత్రమే కోరుకుంటే, తనకు ఆ పదవి ఎప్పుడో లభించి ఉండేదని, కానీ తనకు పదవులు ముఖ్యం కాదని, రాష్ట్ర భవిష్యత్ ముఖ్యం అని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. అనకాపల్లి స్థానం జనసేనదే అయినప్పటికీ, బీజేపీ అధిష్ఠానం అభ్యర్థన మేరకు సీఎం రమేశ్ అభ్యర్థిత్వాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నామని తెలిపారు. "అమ్మ ఒడి పథకం పెట్టినప్పుడు



ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని మాటిచ్చారు. రెండో సంవత్సరం వచ్చేసరికి రూ.1000 తగ్గించి రూ.14 వేలు చేశారు. మరో సంవత్సరం తిరిగే సరికి ఇంకో రూ.1000 తగ్గించి రూ.13 వేలు చేశారు. 2021-22లో మొత్తానికి అమ్మఒడి ఇవ్వకుండా ఎగ్గొట్టారు. ఎంతమంది బిడ్డలు ఉన్నా అమ్మ ఒడి ఇస్తామని చెప్పి, ప్రభుత్వంలోకి వచ్చాక ఒక్క బిడ్డకే అమ్మ ఒడి ఇస్తామని అన్నారు. 89 లక్షల మంది లబ్దిదారులు ఉంటే కేవలం 44 లక్షల మందికే అమ్మఒడి ఇచ్చారు. అందుకోసం రకరకాల కారణాలు చెప్పారు. అమ్మఒడికి ఇచ్చిన నగదు రూ.19,600 మిగతా 2లో

# దుష్ప్రచారం తగదు

**ఉమ్మడి పార్టీల నేతలమంతా ఐక్యతతోనే..**
**బ్యాంకు లావాదేవీలన్నీ క్లియిర్.. ఎన్ఓసీ**
**సైతం తీసుకున్నాం : ఎన్డీయే అరకు**
**పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత వెల్లడి**



(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

బీజేపీ, టీడీపీ, జనసేన నేతలందరమూ ఐక్యతతోనే వున్నామని ఎన్డీయే అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత వెల్లడించారు. సఖ్యతతోనే ఆరకు పార్లమెంట్‌లో విజయం సాధిస్తామని ఆమె పేర్కొన్నారు. ఇటీవల నగరంలో పార్టీ కో-ఆర్డినేషన్ సమావేశానికి అరకు పార్లమెంట్‌కు చెందిన ఆరుగురు అసెంబ్లీ అభ్యర్థులతో సహా ఉమ్మడి పార్టీల ముఖ్య నాయకులంతా హాజరయ్యారని ఆమె వివరించారు. అంతా ఐక్యమత్యంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. తాను ఎస్టీ కాదని, బ్యాంక్ లను మోసం చేసానని ప్రత్యర్థులు ఆరోపణలు చేస్తున్నట్టు ప్రచారం వాస్తవం కాదన్నారు. దుష్ప్రచారం చేయడం తగదని ఆమె పేర్కొన్నారు. బ్యాంకు రుణం మొత్తం చెల్లించి నో డ్యూస్ సర్టిఫికెట్



## ఏక్యూజ్ గ్రూప్ ఆధ్వర్యంలో
## ఘనంగా ఇఫ్తార్ విందు



# వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

## 2 ఫార్మా పరిశ్రమల్లో -ఐదుగురికి తీవ్ర గాయాలు

పరవాడ , ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ఆదివారం తెల్లవారుజామున రెండు ఫార్మా పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా ఐదుగురు కార్మికులు తీవ్ర గాయాలు పాలయ్యారు. ఆల్కలీన్ మెటల్స్ యూనిట్ 3 మిథైల్ నైట్రేట్ గ్యాస్ లీక్ అయిన ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిని అనకాపల్లి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్య చికిత్స పొందుతూ సిహెచ్ రమణ (32) అనే కార్మికుడు మృతి చెందాడు. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలానికి చెందిన రమణ గత కొన్ని సంవత్సరాలుగా ఆల్కలీన్ మెటల్స్ ఫార్మా కంపెనీలో పని చేస్తున్నాడు. రమణకి ఇద్దరు పిల్లలు, భార్య ఉన్నారు. మిగిలిన ఐదుగురు వ్యక్తులలో ముగ్గురు తీవ్ర గాయాలతో అనకాపల్లి ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందుతుండగా ఇద్దరు గాజువాక లోని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే (పాతఅరబిందో ఫార్మా పరిశ్రమ14) పేరు మారిన ఆఫ్టోరియా యూనిట్-6 లో జరిగిన రియాక్టర్ మెన్వల్ పేలిన ప్రమాదంలో అక్కడే పని చేస్తున్న ఆళ్ల గోవిందరావు (32) తీవ్ర గాయాల పాలు కాగా అగనంపూడి లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించటంతో పోస్టుమార్టం కోసం విశాఖ కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. కాగా ఆల్కలీన్ మెటల్ కంపెనీలో ఇది మూడో






ప్రమాదంగా చెబుతున్నారు. పరిశ్రమల్లో భద్రత ఆడిట్ నిర్వహించకపోవడంతో ఫార్మా పరిశ్రమలలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ప్రమాదాలపై ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్, జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలను ఆదుకోవాలని పలు కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టింగ్ అధికారులు ,కాలుష్యనియంత్రణ మండలి అధికారులు ప్రమాదం జరిగిన పరిశ్రమలను సందర్శించి ప్రమాదాలు జరిగిన కారణాలపై విశ్లేషణ చేస్తున్నారు. పరిశ్రమల యాజమాన్యాలు మాత్రం పరిశ్రమంలో ప్రమాదాలు జరిగిన తీరుపైనకానీ గాయపడిన వారి వివరాలు కానీ బయట వారికి తెలియకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నాయి. కేవలం కార్మిక సంఘాల నాయకులు ఇచ్చిన సమాచారం

# తూర్పున ఫ్యాన్ గాలి హోరు..
## వైసీపీ జెండాలతో దద్దరిల్లింది..!




# అభివృద్ధి, సంక్షేమ దిక్సూచి జగన్

**వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి**



విశాఖపట్నం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు 1800 కోట్లు వెచ్చించారని వైఎస్సార్సీపీ రీజినల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం గాజువాక లో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమరనాథ్ లకు మద్దతుగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్టీల్ ప్లాంట్ ప్రయివేటికరణపై ప్రధాని మోడీ విశాఖపట్నం వచ్చినపుడు వేలాది మంది ప్రజల ఎదుటే కుండ బద్దలు కొట్టిన విషయాన్ని అయన గుర్తు చేశారు. గాజువాక నియోజక వర్గంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే సెంటిమెంట్ ను వదులుకునే ప్రసక్తే లేదని విశాఖ వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి ఉద్ఘాటించారు. వైస్సార్సీపీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటికరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. బీజేపీ పార్టీ నేతృత్వంలోని కూటమి విశాఖకు ద్రోహం చేస్తున్నాయని ఆమె విమర్శించారు. విశాఖ కు వ్యతిరేఖంగా వస్తున్న కూటమి నేతలను నిలదీయాలని ఆమె పిలుపు నిచ్చారు. పుట్టినిల్లయిన విశాఖ ఆడపడుచుగా అందుబాటులో ఉండి పనిచేస్తామని అన్నారు. రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ గాజువాక లో గత ఐదేళ్లలో 25 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. గాజువాకలో పట్టిష్టమైన నాయకత్వం వైస్సార్సీపీకి ఉందన్నారు. అందరినీ కలుపుకుని ముందుకు వెళతామన్నారు. కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తకు మిగతా 2లో

## వైసీపీ ప్రభుత్వంలో
# యువతకు ప్రాధాన్యత




## జోనల్ కార్యాలయం
## మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతి






## వలసలు అపాలి.. స్థానికంగా
# ఉపాధి కల్పించాలి..

**-పల్సస్ సీఈఓ గేదెల శ్రీనుబాబు నేతృత్వంలో**
**-'మన ప్రాంతం-మన అభివృద్ధి' పై చర్చా వేదిక**
**-వెనుకబాటుతనానికి కారణం..ఆ మూడు కుటుంబాల రాజకీయమే**
**-నెల రోజుల కార్యాచరణతో ప్రజల ముందుకు: శ్రీనుబాబు**



విజయనగరం బ్యూరో ఏప్రిల్ 7,మేజర్ న్యూస్ : ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధిలో వెనుకబడడానికి, ఈ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస పోవడానికి ఆ మూడు కుటుంబాల రాజకీయాలే కారణమని పల్సస్ సీఈవో గేదెల శ్రీనుబాబు అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో 'మన ప్రాంతం మన అభివృద్ధి' మిగతా 2లో

# రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమి

**చోద్యం చూస్తున్న రెవెన్యూ, సచివాలయం అధికారులు**







గాజువాక,ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ : జీవీఎంసి 74 వ వార్డు పరిధిలో ఉన్న కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన రెవెన్యూ అధికారులు, సచివాలయం అధికారులు చోద్యం చూస్తున్నారు. దయాల్ నగర్ ప్రధాన రహదారి ప్రక్రియ ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన ప్రభుత్వ అధికారులకు, రెవిన్యూ అధికారులకు మిగతా 2లో

## జగనన్న సంక్షేమ పాలనతో
# జన సంక్షేమం

**- ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్**
**- ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్**

సారవకోట ఏప్రిల్ 7 మేజర్‌న్యూస్ : జగనన్న సంక్షేమ పాలన మెచ్చి టిడిపి నుండి వైసీపీకి వరుసగా చేరికలు జరుగుతున్నాయని ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ వ్యాఖ్యానించారు. జగనన్న సంక్షేమ పాలనతోనే జన సంక్షేమం అని ఇది గత ఐదేళ్ల పాలన నిరూపించిందని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. ఆదివారం ఉదయం సారవకోట మండలం



గుమ్మ పాడు పంచాయితీలో జనహోరుగా సాగిన వైసీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన డిప్యూటీ సీఎం ధర్మాన మిగతా 2లో

# విశాఖ ఎంపి టికెట్‌పై కమలనాధుల 'లొల్లి'

(మొదటి పేజీ తరువాయి)

ధీమాతో రాజ్యసభ సభ్యులు, సీనియర్ బీజేపీ నేత జీవీఎల్ నర్సింహరావు గత కొన్ని సంవత్సరాలుగా విశాఖ కేంద్రంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరవ్వడానికి విశ్వప్రయత్నాలు చేస్తూ వచ్చారు. విశాఖలోని బీచ్ రోడ్డులో ఓ గృహాన్ని కొనుగోలు చేసి నేను 'స్థానికుడినే' అని విశాఖ వాసులను నమ్మించడానికి చేయని ప్రయత్నం అంటూ లేదు. విశాఖకు సంబంధించి అనేక సునిశిత ప్రధాన సమస్యల పరిష్కారానికి వీలుగా పార్లమెంటులో తన గళాన్ని అనేక పర్యాయాలు వినిపించారు కూడా. నిజానికి విశాఖ ఎంపిగా గెలుపొందిన ఎంవివి సత్యనారాయణ అయిదేళ్ళ కాలంలో ఎప్పుడూ విశాఖ సమస్యలపై పార్లమెంటులో చర్చించిన దాఖలాలు శూన్యమని చెప్పవచ్చు.ఇదిలా ఉండగా విశాఖ సీటుపై మక్కువ పెంచుకున్న బీజేపీ నేత జీవీఎల్, సీట్ల సర్దుబాటు జరిగి అభ్యర్థుల ప్రకటన పూర్తయ్యి ప్రచారంలో అభ్యర్థులు దూసుకుపోతున్న ఈ తరుణంలో కూడా తన అభ్యర్థిత్వం విషయంలో పునరాలోచన చేయాలంటూ తనకున్న పలుకుబడితో పార్టీ అధిష్టానంపై తీవ్ర స్థాయిలో వత్తిడి చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం.

ఇందులో భాగంగా రాష్ట్ర పార్టీ నేతల్లోని తన వర్గం వారితో పెద్ద ఎత్తున వత్తిడి పెంచుతున్నట్టు సమాచారం. దీంతో ఢిల్లీ పెద్దలు టీడీపీ అధినాయకత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలుస్తోంది. అయితే గత ఎన్నికల్లో సుమారు నాలుగువేల ఓట్ల తేడాతో విశాఖ సీటును కోల్పోయిన టీడీపీ ఈ పర్యాయం ఖచ్చితంగా విశాఖ సీటును తన ఖాతాలో వేసుకోవడం ఖాయం అన్న ఆత్మవిశ్వాసంతో తేలియాడుతూ నూతనోత్సాహంతో ఎన్నికల ప్రచారంలో ఒకవైపు దూసుకుపోతోంది. ఈ తరుణంలో కమలనాధుడు జీవీఎల్ నర్సింహరావు విశాఖ సీటు విషయంలో చేస్తున్న 'హడావుడి' 'పచ్చ' నేతలకు రుచించడం లేదు. సాఫీగా సాగుతున్న ఈ సమయంలో కొత్తగా జీవీఎల్ లొల్లి ఏమిటని లోలోన తెలుగు దేశం నేతలు మదనపడుతున్నారు. ఢిల్లీ కమననాధుల వత్తిడికి తలొగ్గి విశాఖ సీటును తెలుగుదేశం మరో సారి త్యాగం చేసుకుంటుందా ? అలా జరిగితే 'కుటుంబ' కలహాలు చెలరేగే అవకాశాలు లేకపోలేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# దుష్ప్రచారం తగదు

(మొదటి పేజీ తరువాయి)

(ఎన్ఓసీ) కూడా తీసుకున్నట్టు కొత్తపల్లి గీత వివరించారు. తమ పార్టీ నుంచి ఎటువంటి వ్యతిరేకత లేదని కొత్తపల్లి ఆమె సృష్టం చేసారు. 'గీత చుట్టూ..అక్రమ గీతలే' అంటూ పత్రికలో వెలువడింది వాస్తవం కాదని, అది అవాస్తవమని ఎన్డీయే అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత ఒక ప్రకటనలో ఖండించారు. బ్యాంకు రుణం మొత్తం చెల్లించి నో డ్యూస్ సర్టిఫికెట్(ఎన్ఓసీ) తీసుకున్నట్టు ఆమె వివరించారు.

# వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

(మొదటి పేజీ తరువాయి)

మేరకే అధికారులు కూడా స్పందించారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగిన తీరుపై రహస్యంగా ఉంచడానికి పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు అనేక ప్రయత్నాలు చేసినప్పటికిని విషయం బయటకు రావడంతో ప్రమాదాలు జరిగిన ఆయా పరిశ్రమల వద్ద మృతుల కుటుంబ సభ్యులు, గాయపడిన కార్మికుల కుటుంబ సభ్యులు పలు ప్రజాసంఘాల నాయకుల ఆందోళనలతో నిండిపోయాయి. మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం చెల్లిస్తూ గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు యాజమాన్యాలు ముందుకు రావాలని ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఫార్మాసిటీలో తరచూ జరుగుతున్న ప్రమాదాలపై అనకాపల్లి జిల్లా కలెక్టర్ తగిన విచారణ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పరిశ్రమంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల ప్రాణాలను రక్షించే విధంగా తగిన భద్రతా చర్యలు చేపట్టే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

# అభివృద్ధి, సంక్షేమ దిక్సూచి జగన్

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్ లో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. బూత్ స్థాయి లో మంచి ఫలితాలు తీసుకువచ్చిన వారికీ ప్రాధాన్యత ఉంటుందన్నారు.వైస్సార్సీపీ రీజినల్ డిప్యూటీ కో ఆర్డినేటర్ గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ శాసన సభ్యులు, తిప్పల గురుమూర్తి రెడ్డి జిల్లా వైస్సార్సీపీ ఆధ్యక్షులు కోలా గురువులు, మాజీ ఎమ్ ఎల్ ఏ చింతలపూడి వెంకట్రామయ్య, ఊరుకూటి అప్పారావు, సుబ్బారావు, రాజశేఖర్, దేవన్, ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

(మొదటి పేజీ తరువాయి)

చీమ కుట్టినట్టు కూడా లేకపోవడం గమనార్హం. నాడు గెడ్డను కబ్జా చేసి పక్కా ఇల్లు నిర్మించారు. నేడు అదే ఇంటి ముందు ఉన్న కోట్లాది రూపాయల స్థలాన్ని కూడా చదును చేస్తున్నప్పటికీ జీవీఎంసీ, రెవెన్యూ, సచివాలయం అధికారులు అందరూ కుమ్మక్కై అటువైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉంది. స్థానిక పెద్ద మనుషులు, స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు అండదండలతోనే నిర్మాణం జరుగుతుంది. వీరందరూ సచివాలయం, జీవీఎంసీ, అధికారులకు భారీగా ముడుపుల అందించారని వాదన కూడా గట్టిగా వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో రెవిన్యూ అధికారులు ఎవరూ కూడా ఇటువైపు రారని ధీమాతో , సచివాలయం జీవీఎంసీ, అధికారులకు భారీగానే ముట్ట చెప్పామని ఈ స్థలం వైపు, నిర్మాణం వైపు గాని ఎవరూ కన్నెత్తి చూడరని కబ్జాదారుడు బహిరంగనే చెప్తున్నాడు. ఈ విషయంపై ఆర్టీవోకు పలుమార్లు ఫిర్యాదులు చెప్పినప్పటికీ రెవిన్యూ అధికారులు స్పందించకపోవడం పై పలువనుమానాలకు తావిస్తుంది. పేదవాడు చిన్న గుడిసెలు వేసుకుంటేనే సచిపాలించే అధికారులు నానా హంగామా చేస్తారు అటువంటిది కోట్లాది రూపాయలు భూమిని కబ్జా చేసిన రెవెన్యూ జిఎంసి సచివాలయం ఎందుకు స్పందించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ,ఆర్డిఓ తక్షణమే స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## బాధితురాలును పరామర్శించిన
# టిడిపి అభ్యర్థి రాజు



రావికమతం, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్: అగ్ని ప్రమాదంలో కట్టుబట్టలతో మిగిలిన బాధితురాలు ను చోడవరం టిడిపి అభ్యర్థి కే ఎస్ఎన్ రాజు ఆదివారం పరామర్శించారు. మండలంలో కేబీపీ అగ్రహారంలో శనివారం సంభవించిన అగ్ని ప్రమాదంలో సలాది వరహాలమ్మ పూరిల్లు దగ్ధమైన విషయం తెలిసిందే. తమ ప్రభుత్వం రాగానే తగిన విధంగా ఆదుకుంటామని బాధితురాలుకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కోమటి శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాజీమంత్రి కొండ్రు కోనంగిపాడులో
# జయహోబీసీ సమావేశం



వంగర, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ ఈనెల 7న ఉదయం 10 గంటలకు కోణంగిపాడు గ్రామంలో "జయహోబీ సీ" సమావేశంలో పాల్గొంటారని వంగర తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వంగర మండలం లో ఉన్న అన్ని గ్రామాల నాయకులు, సర్పంచ్లు,ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు, అనుబంధ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొనవల సిందిగా కోరుతున్నారు.

## వలసలు అపాలి..
# స్థానికంగా ఉపాధి కల్పించాలి..

(మొదటి పేజీ తరువాయి)

అనే అంశం పై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఆ మూడు కుటుంబాల అభివృద్ధి చెందుతున్నాయే తప్ప ఇతర కుటుంబాలు వృద్ధిలోకి రావడం లేదని, ఆ కుటుంబాల కారణంగా లక్షలాదిమంది ఉత్తరాంధ్ర ప్రజలు ఇతర ప్రాంతాలకు భవన నిర్మాణ కార్మికులుగా, సెక్యూరిటీ గార్డులుగా వలస పోయే పరిస్థితి నెలకొందని అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించి భవిష్యత్తులో తన కార్యాచరణను ప్రకటిస్తానని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో స్థానికులను కాదని వలస నాయకులను ప్రోత్సహించడం సమంజసం కాదని పేర్కొన్నారు. వలస నాయకులు కారణంగా స్థానిక నాయకులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పల్సస్ సంస్థ పనిచేస్తుందని,ఇప్పటివరకు పల్సస్ సంస్థ ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాల్లో 5 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యావరణానికి నష్టం కలిగించని ఇకో ఫ్రెండ్లీ పరిశ్రమలను స్థాపించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా పల్సస్ సంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రధానంగా విజయనగరం జిల్లాలో వ్యవసాయ ఆధార పరిశ్రమలు స్థాపించాల్సిన అవసరం ఉందని, ఈ పరిశ్రమల ద్వారా వచ్చే ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్ కి పరిచయం చేసేందుకు పల్సస్ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నాయకులను ప్రోత్సహించాల్సిన బాధ్యత రాష్ట్ర, జాతీయ పార్టీలపై ఉందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో వెనుకబడిన బీసీ సంఘాల నేతలతో పర్యటించి కార్యాచరణ భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తామని, ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసేందుకు తనకు ఒక రాజకీయ వేదిక కావాలని, ఇందుకోసం ప్రయత్నం చేస్తున్నానని, భవిష్యత్తులో ఏదైనా రాజకీయ పార్టీ తన సేవలను గుర్తిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తూర్పు కాపు సామాజిక వేదిక నాయకులు రొంగళి రామారావు, ముదిలి నాగ భూషణ రావు, మజ్జి అప్పారావు, టి రమణ, చిన్ని ప్రభాకర్, ఆముదాల వలస నుంచి ఎల్ రాజ శేఖర్, వివిధ బీసీ సంఘాల నాయకులైన కిల్లంపల్లి ఆచారి, ఏం సాంబమూర్తి, పైడిరాజు, ఎస్ చిన్ని తదితరులు పాల్గొన్నారు

# జగనన్న సంక్షేమ పాలనతో జన సంక్షేమం

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణదాస్, వైసీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్. బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ ధర్మాన కృష్ణ చైతన్య. ఈ సందర్భంగా సారవకోట మండలం గుమ్మ పాడు పంచాయతీ తెలుగు దేశం పార్టీ ఉప సర్పంచ్ ఇలపండ లక్ష్మణరావు ఆదివారం ఉదయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మాన కృష్ణ దాస్ ఆయనకు వైసిపి కండువాను కప్పి పార్టీలోకి సాధర పూర్వకంగా ఆహ్వానించారు. జగన్ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పాలనకు ఆకర్షితులై వైసీపీలో చేరినట్లు ఉప సర్పంచ్ లక్ష్మణరావు స్పష్టం చేశారు. ఈసందర్భంగా ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ.. గత ఐదేళ్ల జగనన్న పాలనలో రాష్ట్రంలో విద్య వైద్యం, సంక్షేమం, అభివృద్ధి వంటి అనేక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చారని... కొత్తగా మెడికల్ కాలేజీలు.. మూలపేట పోర్టు.. ఉద్దానం కిడ్నీ రోగులకు మెడికల్ రీసెర్చ్ సెంటర్.. నీటిని శుద్ధి చేసే వాటర్ గ్రిడ్ వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజలకు ఆయన మరింత చేరువయ్యారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ యజ్ఞం చేపట్టి.. అన్ని వర్గాల వారి గుండెల్లో గూడు కట్టుకున్నారని ఆయన అన్నారు. అందుకే ప్రజలందరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని.. ఈరోజు తెలుగుదేశం పార్టీ నుండి నాయకులు కార్యకర్తలు వరుస పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అందుకే చేరుకున్నారని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని... అందువలన ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి రెండు ఓట్లు కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్న పాలనకు మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ మాట్లాడుతూ.. జగనన్న సంక్షేమ పాలన మెచ్చి.. నచ్చి తెలుగుదేశం పార్టీ నుండి కూడా అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు వైయస్సార్ పార్టీలో చేరుతున్నారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజలందరూ ఆశీర్వదించాలని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ , సీనియర్ నాయకులు ధర్మాన రామదాస్ లు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొని వైసీపీకి మద్దతు పలకాలని గుమ్మ పాడు పంచాయతీ ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, దేవీప్రసాద్ , పిఎసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, పారశెల్లి తేజేశ్వరరావు, చెంచెల సింహాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, బాదాన క్రిష్ణారావు, పల్లి క్రిష్ణ, యాళ్ళ శ్యామ్ సుందర్, స్థానిక నాయకులు కత్తిరి మోహన్ దాస్ , పాగోటి మోహనరావు, మెండ వెంకటరమణ, పేడాడ డిల్లీరావు , నిక్కు రాజశేఖర్, రావాడ శ్రీనివాసరావు, తోపాటు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అచ్చెన్నను పరామర్శించిన
# పట్టాభి, ప్రముఖ నాయకులు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్: ఇటీవల స్వర్గస్తులైన రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు తల్లి, ఎంపీ రామ్మోహన్ నాయుడు నాయనమ్మ కింజరాపు కళావతమ్మ ఇటీవల స్వర్గస్తురాలు అవడంతో వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ నిమ్మాడలో పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే మాజీ మంత్రి పీతల సుజాత, ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం, వైసీపీ ఎమ్మెల్సీ విప్ శ్రీమతి వరుదు కళ్యాణి, కోటబొమ్మాళి మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు కింజరాపు కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# సీఎం కాదతను... ఓ సారా వ్యాపారి

(మొదటి పేజీ తరువాయి)

కోట్లు అయితే, మద్యాన్ని నిషేధిస్తామని చెప్పి నాన్న గొంతును సారాతో తడిపి సంపాదించింది రూ.లక్ష కోట్లు... ముఖ్యమంత్రి కాదతను... ఓ సారా వ్యాపారి, ఇక ఇసుక వ్యాపారి, భూములను కొల్లగొట్టే ఒక మోసగాడు.నేను ఒక ఉద్యోగి కొడుకుని. సగటు జీవికి పెన్షన్ ఎంత అవసరమో నాకు తెలుసు. మేం సినీ రంగంలో ఎదిగిన తర్వాత కూడా మా నాన్న మా వద్ద నుంచి డబ్బులు తీసుకునేవాడు కాదు. ఆయన తన పెన్షన్ డబ్బులోంచి మాకు పుట్టినరోజుకు ఏవైనా కొనిచ్చేవాడు. పదవీ విరమణ చేసిన ఉద్యోగికి పెన్షన్ అనేది ఒక పెద్ద కొడుకు వంటిది. అందుకే, మా ప్రభుత్వం వచ్చిన ఏడాది లోపు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) కు పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తాం. వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వనని మీ ముందుకు వచ్చాను... ఏపీ ప్రభుత్వ మాజీ ఉద్యోగి కొడుకుగా ఇవాళ చెబుతున్నా... మీ పెన్షన్ పథకాన్ని మీకు అనుకూలంగా కూటమి ప్రభుత్వం తీసుకువస్తుంది. అనకాపల్లి నడిబొడ్డున నిలబడి నూకాలమ్మ సాక్షిగా మీకు అండగా ఉంటామని హామీ ఇస్తున్నా... అంటూ పవన్ భావోద్వేగాలతో ప్రసంగించారు.

అనకాపల్లి కోడిగుడ్డు.. కి.మీ రోడ్డు వేయలేకపోయింది: పవన్

"అనకాపల్లి అంటే అందరికీ బెల్లం గుర్తొస్తుంది. కానీ, ఇప్పుడు అనకాపల్లి కోడి గుడ్డు పేరు వింటున్నాం. కోడి గుడ్డు పెట్టింది.. ఇంకా పొదుగుతూనే ఉంది. వైకాపా కోడి.. ఈ జిల్లాకు ఒక డిప్యూటీ సీఎంను, ఐదు పోర్టుఫోలియోలకు మంత్రిని, ఒక విప్‌ను ఇచ్చింది. కానీ, ఒక్క కిలోమీటరు రోడ్డు కూడా వేయలేకపోయింది" అంటూ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను ఉద్దేశించి పవన్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి అనకాపల్లిలో నిర్వహించిన వారాహి విజయభేరి యాత్రలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జగన్ ఒక సీఎం కాదు.. సారా వ్యాపారి, ఇసుక దోపిడీ దారు అని ధ్వజమెత్తారు."నా ఒక్కడి ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి రాలేదు. మంత్రి పదవి కోరుకుంటే ఎప్పుడో వచ్చేది. కానీ, నాకు పదవులు ముఖ్యం కాదు.. రాష్ట్ర భవిష్యత్ ముఖ్యం. ఒక్క ఎంపీ, ఎమ్మెల్యే లేకపోయినా దశాబ్దకాలం పాటు పార్టీని నడపడం అంత సులభం కాదు. అయినా సరే, మీ భవిష్యత్తు బాగుండాలనే ఆకాంక్షతోనే పనిచేస్తున్నా. ఈరోజు ఎక్కడికి వెళ్లినా నాకు అశేష ప్రజాభిమానం ఉంది. ఇంత ప్రజాభిమానాన్ని మా పార్టీకే సొంతం చేసుకోవాలన్న స్వార్థం ఉంటుంది. కానీ, స్వార్థాన్ని దాటి మీకోసం వచ్చా. కూటమి ప్రభుత్వం రావాలంటే ఒక్క తప్పు కూడా జరగకూడదు. అన్ని శక్తులు కలవాలి. అందుకే.. 21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలతో సరిపెట్టుకున్నాం. అనకాపల్లి పార్లమెంట్ స్థానం జనసేనది అయినప్పటికీ కేంద్ర నాయకత్వం అభ్యర్థన మేరకు వదులుకోవాల్సి వచ్చింది. అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ, ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే ఉద్యోగులకు న్యాయం చేస్తాం. ఉద్యోగులకు పింఛను ఎంత ముఖ్యమో నాకు తెలుసు. సీపీఎస్ సమస్యకు పరిష్కారం

## రేపు దళాయివలసల
# రామమందిరం వద్ద పంచాంగశ్రవణం
### - టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కార్యక్రమం
### - గులిపల్లి చినతిరుపతిరావు వెల్లడి




గరుగుబిల్లి, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్తు విజయనగరం జిల్లాశాఖ మనగుడి కార్యక్రమంలో భాగం గా మండల పరిధిలోని దళాయివలస గ్రామంలోని రామాలయం వద్ద ఈనెల తొమ్మిదవ తేదీన ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు శ్రీక్రోధినామసంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా రామాలయం వద్ద పంచాంగ శ్రవణం కార్యక్రమ ముకు సంబంధించిన బ్యానర్ ను ప్రోగ్రాం అధికారి కె రాజగోపాలరావు, గులిపల్లి చినతిరుపతిరావులు ఆదివారం విడుదల చేశారు. అదేవిధంగా పంచాంగశ్రవణం కార్యక్రమమును బ్రహ్మశ్రీ వేదమూ ర్తులైన పొందూరు సుధాకుమార్ ఆధ్వర్యంలో నిర్వ హించడం జరుగుతుందన్నారు. పంచాంగ శ్రవణం కార్యక్రమం తదుపరి ఉగాది పచ్చడి ప్రసాద వితరణ జరుగుతుందని గులిపల్లి చిన తిరుపతిరావు తెలిపారు.

# రాష్ట్రలో సూపరి పాలన కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి



మెంటాడ, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సుభిక్ష పరిపాలన కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు సబ్బవరపు రాజశేఖర్ అన్నారు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో జనసేన సభ విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జననేత బడుగుల ఆశాజ్యోతి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలే ఆర్థిక స్థితిగతులను గుర్తించి వైసిపాలన అంతము కావాలనే సంకల్పించారని అందుకు గ్రామాల్లో ప్రజలు జనసేన పార్టీలోకి వస్తున్నారని అన్నారు ఆర్థిక సంక్షేమంలోకి నెట్టిన జగన్మోహన్ రెడ్డి ఈసారి ఓటమి తప్పదని అందుకు ప్రతి ఒక్క జన సైనికుడు తన వంతు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా గుచ్చేశారు లక్ష్మీపురం గ్రామంలో జరిగిన సభకు ఆ గ్రామం నుండి సుమారు 50 కుటుంబాలకు చెందిన ప్రజలు పార్టీ కండువా వేసుకోవడం జరిగినది ఈ సందర్భంగా చీపురుపల్లి అచ్చయ్యమ్మ కుమార్తె పైడితల్లి డయాలసిస్తో చనిపోయినందుకు ఆ కుటుంబాన్ని ఆదుకోవడం నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆది సహాయము అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పొట్ట శేఖర్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు టి సూర్యనారాయణ ఉపాధ్యక్షులు మణిపూర్ అప్పలనాయుడు జనసేన యువ నాయకులు పాండ్రంకి శ్రీనివాస నాయుడు అంకవరపు తిరుపతి లక్ష్మీపురం గ్రామ యువత పలు గ్రామాలు చెందిన జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాజులరేగ ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



విజయనగరం టౌన్, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్: నగరంలోని గాజులరేగ ప్రాంతంలో జరిగిన ఇంటింటి ప్రచారంలో నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఆయన రాకను పురస్కరించుకొని ప్రజలు, వైసీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలమాలలతో ముంచెత్తారు.మహిళలు మంగళ హారతులు ఇచ్చి విజయ తిలకాలను దిద్దారు. అభివృద్ధికి స్ఫూర్తిదాతగా నిలిచిన కోలగట్లకు అఖండ స్వాగతం పలికారు.అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ప్రజా సంక్షేమ పాలన అందించిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరూ మరోసారి దీవెనలు అందించాలని కోలగట్ల కోరారు. తనను శాసనసభ్యునిగా గెలిపించినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, వైసిపి నాయకులు కనుగల రాజా మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా ఐదేళ్లపాటు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో ప్రజా పాలన సాగిందన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకొని అవసరమైన సహాయ సహకారాలు అందించారని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా ఉన్నామన్న భరోసానిస్తూ ధైర్యాన్ని ఇచ్చిన కోలగట్ల ఎన్నటికీ అభినందనీయులని అన్నారు. అటువంటి నేతను మరోసారి గెలిపించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందే విధంగా చూడాలని కోరారు. గాజులరేగ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా నీటి సమస్య ఉండేదని, మౌలిక సదుపాయాలు కొరతతో చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వారని అయితే సమస్యను కోలగట్ల దృష్టికి తెచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి చొరవ చూపారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నడిపిల్లి ఆదినారాయణ, పట్టా ఆదిలక్ష్మి, వైసిపి నాయకులు మన్యాల కృష్ణ గారు, జమ్ము మధు, జామాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలిపిన స్వామి



విజయనగరం టౌన్, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లింలందరికీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు కంటోన్మెంట్ ముస్లింల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. అందరికీ ఇఫ్తార్ విందును పంచి అభినందనలు తెలిపారు. ఆయనకు ముస్లిం సంప్రదాయంలో సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో అన్ని మతాలవారు పవిత్ర మాసంగా రంజాన్ ను భావిస్తారన్నారు. అలాంటి రంజాన్ మాసంలో 41 రోజులపాటు ముస్లిం సోదరులు ఉపవాసముండి ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారన్నారు. ఈ తరుణంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం వాటిలో తనను భాగస్వామ్యం చేయడం ఆనందంగా ఉందన్నారు. తరతరాలుగా నగరంలో ముస్లింలు హిందువులు సోదరుభావంతో మెలగడం సంప్రదాయంగా వస్తుందన్నారు. ఇదేరేతిన ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నిండాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తమన్న శెట్టి,ఎస్విపి రాజేష్, స్థానిక కార్పొరేటర్ నారాయణస్వామి, ధనలక్ష్మి, పట్నాన పైడిరాజు,రహీం, హరీష్, మాలిక్, సులేమాన్,మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మక జయకృష్ణ విజయం సుస్పష్టం..



పాలకొండ, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్: నిమ్మక జయకృష్ణ పాలకొండ నియోజకవర్గం ఆశాకిరణమని, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో మొట్టమొదటి స్థానం జనసేన పార్టీకి అత్యదిక మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని తూర్పు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పొదిలపు కృష్ణమూర్తి నాయుడు తెలిపారు. వీరగట్టం మండలం రాజుపురంలోని నిమ్మక జయకృష్ణ స్వగృహంలో తెలుగుదేశం క్యాడర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ తనను ఎంతో ఆదరిస్తున్న నియోజకవర్గం సీనియర్ నాయకులు, కార్యకర్తలకు దన్యవధాలు తెలిపారు. గడిచిన 10.సంవత్సరాలు గ తనని ఆదరిస్తున్న అభిమానులకు ఈసారి విజయాన్ని బహుమతిగా ఇస్తానని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు నియోజకవర్గంలో క్యాడర్ మరియు నాయకులతో ఉన్న సత్సంబంధాలను గుర్తించి జనసేన అభ్యర్థిగా జయకృష్ణని ప్రకటిస్తారని సీనియర్ నాయకులు కర్నేన అప్పలనాయుడు అన్నారు. ఉదయన ఉదయ్ భాస్కర్ మండల పార్టీ అధ్యక్షులు వీరగట్టం, సవర ముఖలింగం మండల పార్టీ అధ్యక్షుడుసీతంపేట, భోగవరపు రవినాయుడుమండల పార్టీ అధ్యక్షుడు భామినీ మండలం, గంటా సంతోష్ పాలకొండ పట్టణ పార్టీ అధ్యక్షుడు జామి లక్ష్మీ నారాయణ వీరఘట్టం పట్టణ పార్టీ అధ్యక్షుడుమేడిబోయిన జగదీష్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భామినీ మండలం పొన్నాడ నాగేశ్వరరావు అరకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నివర్తి శశి %చీఖజ% అధ్యక్షుడు పరిశర్ల వెంకటరమణ తెలుగు యువత అధ్యక్షులు పాలకొండసిరిపురపు జగదీష్ తెలుగు యువత అధ్యక్షులు పాలకొండ వాలురౌతు మనోజ్ తెలుగు యువత అధ్యక్షులు భామినీ మండలం సవర సంతోష్ తెలుగు యువత అధ్యక్షులు సీతంపేట మండలం ఇమరిక పవన్ ఐటీడీపీ కోఆర్డినేటర్ పాలకొండ, భామిని, వీరగట్టం, సీతంపేట మండలాలకు చెందిన సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

17 సూర్య
శ్రీకాకుళం

## ఎన్నికల తనిఖీలలో
# వెండి, నగదు స్వాధీనం



**నరసన్నపేట, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం జరిపిన తనిఖీలలో నరసన్నపేట మండలం సత్యవరం కూడలి వద్ద ఎటువంటి రసీదులు లేని 12 కేజీల వెండి ఆభరణాలను ఎన్నికల డిటి గాయత్రి ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకొని ఆర్ ఓ కు అప్పగించారు. సమాచార అందుకున్న వాణిజ్య పన్నుల అధికారులు వెండి వస్తువులు పరిశీలించి తప్పనిసరిగా రసీదులు ఉండాలని ఏవైనా వస్తువులు 200 రూపాయల కంటే ఎక్కువ ధర చెల్లించి తప్పనిసరిగా షాపు నుండి రసీదు తీసుకోవాలని, షాప్ యజమానులు కూడా రసీదు ఇవ్వాలని లేనియెడల ఫిర్యాదుల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం 50వేల రూపాయలు కంటే అధికంగా నగదు గాని బంగారం వెండి ఆభరణాలు గాని తరలిస్తే తప్పనిసరిగా వాటికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల చర్యలు తీసుకోబడతాయని ఇది ప్రజలందరూ గమనించాలని విజ్ఞప్తి చేశారు. పోలాకి మండలం జడూరు జంక్షన్ వద్ద వాహన తనిఖీలలో భాగంగా 78,000 నగదును రామయ్య వలస గ్రామానికి చెందిన చింతాడ సుగుణ వద్ద నుండి ఫ్లయింగ్ స్క్వాడ్ టీం 2 ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలలో స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎన్నికల డిటి శరత్ బాబు తెలియజేశారు.

## అభివృద్ధి ఆయనదే : కూటమి
# ఉమ్మడి అభ్యర్థి గొండు శంకర్
### భూదందాలతో కోట్లు కూడగట్టుకున్న ధర్మాన



**శ్రీకాకుళం, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్:** బాబు సూపర్ సిక్స్ పథకాలతో నగరంలోని 49వ డివిజన్ పరిధిలోని పి ఎన్ కాలనీలో ఆదివారం ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ ప్రచారం జరిగింది. బీజేపీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ కన్వీనర్ పైడి వేణుగోపాల్ మరియు పైడి రాజారావు ఆధ్వర్యంలో కాలనీలో విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం చేపట్టారు. అదేవిధంగా గార మండలం రామచంద్రపురం పంచాయతీలో శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ అధ్యక్షతన, అంబటి చక్రధర్, అంబటి రంగారావు మాస్టర్, సాదు జనార్ధన, కుంచాల సురేష్, సాదు మల్లికార్జున ఆధ్వర్యంలో ప్రజా గళం,బాబు సూపర్ సిక్స్ పథకాలు ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ప్రచారంలో భాగంగా గొండు శంకర్ మాట్లాడుతూ. పేదవాడి సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను తుంగలోకి తొక్కిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రస్తుత పథకాలను రద్దు చేస్తుందని ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. పేదవారిని సంపన్నులుగా మార్చడమే లక్ష్యంగా ఎన్ డి ఏ నేతృత్వంలో ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. బాబు సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వరాలు అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అయిదేళ్లలో జరిగిన అభివృద్ధి ఏంటో చూపాలని వైకాపా నేతలను ప్రశ్నించారు. మంత్రి తన శాఖను అడ్డుపెట్టుకుని భూదందాలకు పాల్పడి కోట్లాది రూపాయలు కూడగట్టుకున్నారని ఆరోపించారు. అభివృద్ధి అంటే నియోజకవర్గంలో ధర్మాన స్వంత అభివృద్ధి తప్ప ఇంకెక్కడా కనపడదని ఎద్దేవా చేశారు. కార్పొరేషన్ గా మున్సిపాలిటీ అభివృద్ధి చెంది పదేళ్ళ అయిన నగరం మాత్రం 20 ఏళ్ళు వెనక్కి వెళ్లిందని. రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా వున్నాయని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా రామ్మోహననాయుడు, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతపల్లి దుర్గారావు గాంధీ, పైడి హరికృష్ణ, జీ ఉమామహేశ్వరరావు, పప్పల రామారావు, ఏ రామారావు, భరత్, జగదీష్. భగత్, టిడిపి నాయకులు కోడాడ హరి గోపాల్, పాండ్రంకి శంకర్, మైలపల్లి నరసింహమూర్తి, బోళ్ళ నాగేంద్ర యాదవ్, బుర్రి మధు, దొండపాటి నవీన్, రెడ్డి గిరిజ శంకర్, తాళ్లూరు నవీన్, నక్క శంకరరావు, పేడాడ రమణమూర్తి, రావుల గాంధీ, అందవరపు శ్రీనివాసరావు, చింతనిప్పుల రాజేంద్ర, కే శ్రీను, అంబటి లక్ష్మీరాజ్యం, పేట పద్మావతి, టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో
## సత్తాచాటిన మండల విద్యార్థులు



**మెళియాపుట్టి, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలం లో నడసంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒడియా టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మేధ టాలెంట్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు. మండలంలో గొప్పిలి, సుందరాడ,చాపర,పద్ద ఒడియా విద్యార్థులు ఈ టాలెంట్ టెస్టులో పాల్గొన్నారు. మండల విద్యాశాఖాధికారులు దేవేంద్ర రావు, పద్మనాభరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతిని నడ సంద్ర ఉన్నత పాఠశాల విద్యార్థి యస్వంత్ మిశ్రా కైవసం చేసుకోగా ద్వితీయ బహుమతిని మేనక మజ్జి పద్ద స్కూల్, తృతీయ బహుమతిని సిట్టున్ సర్దార్ రట్టిని పాఠశాల నుంచి గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులు కు బహుమతులు, మెమెంటో లను అతిథులు అందించారు.కార్యక్రమ నిర్వహణను అపోటా జిల్లా వైస్ ప్రెసిడెంట్ సురేంద్ర పండి, మండల అధ్యక్షులు రవి కుమార్, సెక్రటరీ రాజేష్,హెచ్. ఎం రమేష్ చౌదరి, రవి నారాయణ,రామలక్ష్మి, సామల్, దేవేంద్ర మిశ్రో, నాగేశ్వరరావు, అంజనా దాస్, మమీన, మరియు విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చూపిస్తా

- వలసనేతలతో అభివృద్ధి సూన్యం
- ఆరు గ్యారెంటీలతో మహిళలో ఆర్థికాభివృద్ధి
- ప్రజలు ఉమ్మడి ప్రభుత్వాన్ని కోరుకోంటున్నారు

**కొత్తూరు, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ పాతపట్నం అభ్యర్థిగా ఎంపిక చేసిందని, నియోజకవర్గం ప్రజలు ఒక్కసారి ఆదరించి శాసన సభకు పంపిస్తే అభివృద్ధిఅంటే ఏమిటో చూపిస్తానని అభివృద్ధిని కాంక్షించే ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని దేశం పార్టీ అభ్యర్థి మామిడి గోవిందరావు కోరారు. ఆదివారం కొత్తూరు మండలంలో వసప, వసప కాలనీ కుంటిభద్ర, గ్రామాల్లో మామిడి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.తన ఎన్నికల ప్రచారం లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చి ఊరేగింపులో పాల్గొన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ లతో కూడిన సూపర్ సిక్స్ రపత్రాలను ఇంటింటి కి అందజేసిన తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి తనకు గెలిపించాలని ఆయన తన అనుచరులతో కలసి ముమ్మరం గా ప్రచారం చేశారు. ఈ సందర్భం గా మామిడి మాట్లాడుతూ వలస నేతలు పాలన లో నియోజకవర్గం వర్గం అభివృద్ధి లో వెనుకబడి పోయిందని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని, పార్టీల అతీతంగా తనకు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను కార్మికుని గా క్రింద స్థాయినుంచి పనిచేసి ఈ స్తాయికి చేరానని , నిరుపేదలు క్రిందిస్తాయి కూలీలు కష్టసుఖాలు ఏవిధంగా ఉంటాయో తనకు తెలుసునని అందువలన పాతపట్నం కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి



చేస్తానని భరోసా కల్పించారు. తెలుగు దేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన సూపర్ సిక్స్ ఆరు గ్యారెంటీల ద్వారా విద్య ,ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు.కుంటిభద్ర పంచాయితీ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో అభ్యర్థి గోవిందరావు కు గ్రామస్తులనుంచి విశేష స్పందన లభించింది. మండల సీనియర్ దేశం నేత మాజీ వైస్ యం పి పి ఆగతముడి బైరాగినాయుడు ఇంటికి మామిడి వెళ్లి తనకు మద్దత్తు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఐతే రెండు రోజుల తర్వాత చెబుతానని నాయుడు అన్నట్లు సమాచారం. కుంటి భద్ర లో సూపర్ సిక్స్ ఆరు గ్యారెంటీల కరపత్రాలు ఇంటింటి ప్రచారంలో అందజేశారు. కుంటిభద్ర ప్రచారంలో మామిడి కి విశేష ఆదరణ లభించడం గమనార్హం. మామిడి గోవిందరావు ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి గెడ్డవలస కమలాకర రావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు మాతల గాంధీ, ఎద్దు దాసునాయుడు, నాయవాది ఒలు రౌతు సుధాకరరావు, మాజీ సర్పంచ్ ఆగతముడి మాధవరావు, వానసర్వేశ్వరరావు, అరుఓలు దశరధరావు, బిజెపినాయకులు సిహెచ్ గోవిందరావు, జనసేన మండల కన్వీనర్ దొంపాక జయరాజ్, ఇస్పై వెంకటేష్ ప్రచారంలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల రథసారథి జగనన్నకే మళ్లీ పట్టం

- రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుకే
-అన్నీ సీట్లు గెలిచి జగనన్నకు కానుక
- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్

**నరసన్నపేట, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం చోడవరం, కోబగాం, నడగాం పంచాయతీల్లో వైసీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ ఇంటింట ప్రచారం నిర్వహించారు. దాసన్నకు అపూర్వ స్వాగతంలభించింది.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తు అయినటువంటి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు శనివారం సాయంత్రం నరసన్నపేట మండలం చోడవరం, కోబగాం నడగాం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాల రారాజుగా జనం గుండెల్లో గుడి కట్టుకున్న జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని ప్రజల సిద్ధంగా ఉన్నారని మళ్లీ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమన్నారు. ప్రజలందరూ రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తు పైనే వేయాలని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ ను అలాగే నన్ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. జిల్లాలోని ఎంపీ సీటుతో సహా, అన్ని ఎమ్మెల్యే సీట్లు కూడా గెలిపించుకుని జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇద్దామని ఆయన పేర్కొన్నారు. ఈ



సందర్భంగా చోడవరం గ్రామ వీధుల్లో అధిక సంఖ్యలో మహిళలు హాజరై జగనన్న పాటలకు డ్యాన్సులు వేస్తూ దాసన్నను ఊరేగింపుగా తీసుకెళ్లి అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, మండల పార్టీ అధ్యక్షుడు లుకలాపు రవికుమార్, ఉపాధ్యక్షుడు బగ్గు రమణయ్య, ,జేసీఎస్ సురంగి నర్సింగరావు, జిల్లా ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, మండల మహిళా అధ్యక్షురాలు పుట్టా ఆదిలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షులు పోట్నూరు సాయిప్రసాద్, అటవీ శాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, మండల కోఆప్షన్ సభ్యులు రమణ సాహూ, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు యాబాజి రమేష్, సురవరం పాపినాయుడు చోడవరం వైసీపీ నాయకులు అంపోలు సుధ, ఎంపిటిసి పంగ శ్రీరాములు, సర్పంచ్ బగ్గు సంతు, పోలాకి నరసింహమూర్తి, పోలాకి రమణయ్య, కింతలి చలపతి, కంక్యాన నరసింహమూర్తి, దేవిడ్, బగ్గు సింహాచలం, ముద్దాడ

# త్రాగు, సాగునీటి సమస్యలు తీరుస్తాం : బగ్గు రమణమూర్తి

### పోలాకి మండలంలో వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు

**నరసన్నపేట, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గంలో పోలాకి మండలం రాళ్లపాడు గ్రామానికి చెందిన 200 కుటుంబాలు వైస్సార్సీపీ పార్టీని వీడి టీడీపీలో చేరిన సందర్భంగా టిడిపి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి. రాళ్లపాడు గ్రామంనుండి వైసీపీని వీడి టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్ బోర క్రిష్ణ, వార్డు సభ్యులు, బోర అప్పలరాజు, టీ. క్రిష్ణ, కుమ్మరి భూషణ మరియు 150 పైగా కుటుంబాలు, వనితమండలం గ్రామం వైసీపీని వీడి టీడీపీలో చేరిన ఎన్ని రమేష్,ఎన్ని సూర్యారావు, రాకోటి వెంకటరావు, కురిటి గోవిందరావు, కురిటి చిన్న రమణగారు, దంతవేణు, దంత సింహాచలం,కుమ్మరి ముఖలింగం, కడగల సూర్యనారాయణ కుమ్మరి కారువోడు, రాము,సూరప్పాడు, మరియు 30 కుటుంబాలు టీడీపీ పార్టీలో చేరాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా పోలాకి మండలం, వనితమండలం, రాళ్లపాడు పంచాయితీ లో ప్రచారం నిర్వహించిన ఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఘనస్వాగతం ఫలికిన గ్రామ మండల నాయకులు అంతరం గ్రామంలో ప్రచారం ఇంటి –ఇంటికి నిర్వహిస్తున్న ఉమ్మడి మేనిఫెస్టోను, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఉమ్మడి కూటమి తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రమణమూర్తి, ఎంపీ అభ్యర్థిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎన్నికల్లో



అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. నరసన్నపేట నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రిగా ఉండి కూడా అభివృద్ధి జరగలేదని నారుమడులు ఎండిపోవడం రైతులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కోవడం ఈ వైసీపీ పాలనలో చూసామని, గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు కూడా ఉండడం బాధాకరమని తెలుగుదేశం అధికారంలోకి రాగానే సాగునీటి కాలువల పూడికతీత పనులను నిర్వహించి వ్యవసాయదారులకు అండగా ఉంటామని, సురక్షిత మంచినీరు సరఫరా అని అన్ని గ్రామాలకు అందిస్తామని రమణమూర్తి హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కారుకోల రామారావు, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పల నాయుడు, బైరి భాస్కర్ రావు, బగ్గు అర్చన, రోనాంకి కృష్ణం నాయుడు, కురిటి ఈశ్వర్ రావు, చిట్టీ సింహాచలం మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీలకు ప్రాధాన్యం ఇచ్చాం

- రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు
- వైయస్ఆర్‌సీపీలోకి భారీగా చేరికలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్:** టౌన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన బీసీ నేతలు రెవెన్యూ శాఖా మంత్రివర్యులు ధర్మాన ప్రసాదరావు సమక్షంలో వైఎస్సార్సీపీ లో చేరారు. వారికి ధర్మాన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మాట్లాడుతూ..బీద వర్గాలకు అనుకూలంగా ఉండే విధంగా ఈ ప్రభుత్వం ఉంది. అన్ని వర్గాలకూ చెందిన కుటుంబాలు ఇవాళ సుఖ సంతోషాలతో ఉన్నాయంటే అందుకు సంక్షేమ పథకాలే ప్రధాన కారణం. స్వాతంత్ర్యానంతరం ఎన్నడూ లేని విధంగా అనూహ్య రీతిలో ఇవాళ మన శ్రీకాకుళం జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం దిద్దాం. మూలపేట (టెక్కలి నియోజకవర్గం)లో 4 వేల కోట్ల రూపాయల తో పోర్టు నిర్మాణపు పనులు చేపట్టాం. 400 కోట్ల రూపాయలతో బుడగట్ల పాలెం(ఎచ్చెర్ల నియోజకవర్గం) లో ఫిషింగ్ హార్బర్ పనులను ఆరంభించాం. 700 కోట్ల రూపాయలతో ఉద్దానం ప్రాంతానికి సురక్షిత తాగునీరు అందించాం. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల – తిరుపతి దేవస్థానంలో ఆనాదిగా వస్తున్న సన్నిధి గొల్లలు స్వామి వారి మొదటి దర్శనం చేసుకునే విధంగా సంబంధిత నియమాన్ని పునరుద్ధరించాం. ఆ రోజు ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేశాం. సామాజిక వర్గ ప్రాధాన్య క్రమంలో భాగంగా యాదవులకు రాజ్యసభ టికెట్,5 ఎమ్మెల్సీ టిక్కెట్లు ఇచ్చాం. ఇప్పుడు 2 ఎంపీ టికెట్లు,4 ఎమ్మెల్యే టిక్కెట్లు కేటాయించాం. ఇన్నాళ్లూ టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో యాదవులకు



ఇన్ని పదవులు ఇచ్చారా ? అని ప్రశ్నిస్తున్నాను. చిన్న కులాలకు శక్తిని ఇస్తూ,వారి ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్న ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని విన్నవిస్తున్నాను. ఇవాళ 31 లక్షల మందికి నిరుపేదలకు ఇళ్ళ పట్టాలు ఇచ్చాం. శ్రీకాకుళం నియోజవర్గంలో 24 వేల మందికి పట్టాలు అందించాం. ఆర్థికంగా ఏమీ లేని వర్గాలకు నిలువ నీడ కల్పించేందుకు.,వారు దర్జాగా జీవించేందుకు తలెత్తుకునే విధంగా బతికేందుకు ఊళ్లకు ఊళ్లు నిర్మాణం చేపట్టాం. పెద్దపాడు గ్రామంలో తాగునీటి అవస్థలు తీర్చేందుకు సంబంధిత పనులకు ప్రాధాన్యం ఇచ్చాం. ఇందుకు 24 కోట్ల రూపాయలతో డ్రింకింగ్ వాటర్ స్కీమ్ నిర్మాణం చేపట్టాం. గతంలో మంత్రిగా ఉన్నపుడు 1048 మందికి ఇళ్లు ఇచ్చి,పూరిళ్లు లేని గ్రామంగా పెద్దపాడును మలిచాం. అలానే ఎన్నడూ లేని విధంగా మొదటిసారి అరసవల్లి ట్రస్ట్..లో బీసీలకు స్థానం కల్పించి,వారికి సముచిత రీతిన గౌరవించాం. వీటన్నింటనీ మీరు గమనించండి. మేలు చేసే ప్రభుత్వానికి మరోసారి మద్దతు ఇవ్వండి. ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి. అని ధర్మాన పేర్కొన్నారు

# గౌత శిరీష ఆధ్వర్యంలో పలాసలో వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు

**పలాస, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్:** పలాస మున్సిపాలిటి మూడువ వార్డు శివాజీ నగర్ లో వైకాపా నుంచి టిడిపిలోకి నలపై కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకొన్నారు. వైకాపా ప్రభుత్వం అరచకాలు మంత్రి వేదిపులు తట్టుకోలేకే వైకాపా ను వీడి గౌతుశిరీష అద్వర్యంలో టిడిపిలో చేరారు. బిల్లు, నారాయణమ్మ, తులసి, భూమిక, నారాయణ, మోహన్ నారాయణ, హరి, ఈశ్వరరావు,,మద్దు పాపారావు, దానేశ్వరరావు, హలో ప్రసాదు, వెంకటరమణ, కృష్ణ, శివకుమార్, చిన్న బాబు,రాజు, ఆదమ్మ, జయ, సరసమ్మ, నాగమణి, నాగమణి ఆర్. ఎ దానమ్మ, పార్వతి, నీలమ్మ,, అన్నపూర్ణమ్మ, పాపమ్మ, లక్ష్మి, జయమ్మ,, మహాలక్ష్మి, జానకి,వి, వై జానకమ్మ, సీతమ్మ , పద్మ, వి దమయంతి, యండమూరి వెంకటరమణ, పాపమ్మ, లోకనాదం, రాజారావు, రాజప్పుడు, తదితరులు చేరారు., ఈ కార్యక్రమంలో వజ్జ బాబురావు, లొడగల కామేష్, గాలి క్రిష్ణరావు, గురిటి



సూర్యనారాయణ అంబటి క్రిష్ణమూర్తి, బద్ద నాగరాజు, సప్ప నవిన్, సవర రాంబాబు, జొగ మల్లి, కొండే నర్సింహులు,గొళ్ళ చంద్రరావు, సార నోములు . యుగందర్, తదితరులు పోల్గోన్నారు.

## ఎంపీ ఆధ్వర్యంలో
# వైసీపీ నుండి టిడిపిలోకి



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్:** ఇచ్ఛాపురం నియోజకవర్గం కవిటి మండలం కొండిపుట్టగ గ్రామంలో ఇచ్ఛాపురం శాసనసభ్యులు బెందాళం అశోక్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లందారి పుట్టగ లో మురపాల కుమారి కాళిప్రసాద్ మరియు సుమారుగా 300 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింట ప్రచారం నిర్వహించిన
# ఉమ్మడి అభ్యర్థి శిరీష



**పలాస, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్:** పలాస మండలం నీలావతి పంచాయితీ కొత్తూరు, పెదంచల పంచాయతీ మరదరాజపురం, జగ్గానదపురం గ్రామాలలో ఇంటింటా ప్రచారం గౌతు శిరిష చేపట్టారు. ప్రతి చేనుకు నీరు ప్రతిచేతికి పని కల్పించడమే నా ధ్యేయమని. ఉద్దానం రైతులకు జీడి పంటకు గిట్టుబాటుధర, జీడి అదారిత పరిశ్రమలు ఏర్పాటు తద్వారాయువతకు ఉపాది కల్పించడం నా లక్ష్యంమని మీ ఓటు తెలుగుదేశం కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని కోరారు.ఈ సందర్భంగా రైతుల మాట్లాడుతూ మా భూమి తీసుకొని కూడా మంత్రి మాకు నష్టపరిహారం ఇవ్వకుండా తన చుట్టూ తిప్పుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిరికట్ల విఠలరావు, అరణకుమారి, వజ్జ బాబు రావు, మండల అధ్యక్షుడు లక్ష్మణరావు, కార్యధర్శి దువ్వాడ సంతోష్ కుమార్, తల గాణ నర్సింహమూర్తి, దువ్వాడ శ్రీహర్ష, బిజెపి నాయకులు రామానంద స్వామీజీ, మామిడి మామిడి ప్రసాదు, జనసేన నాయకులు సంతోష్ పండా, అట్టాడ వాసు, తమ్మినేని గంగారామ్, అవుగాన ధశరద, కిక్కర డిల్లీరావు, మురిపింటి కుమార్ రాజు, మోహనరాజు, ఒరియా మోహనరావు, వంకల కూర్మారావు, చైతన్య పాణిగ్రహి, కైలష్ పండా, విమల పండా, నిరంజన పండా, మామిడి ధర్మారావు, మూల అచ్చుతరావు, సనపల గోపాల క్రిష్ణ, కమలమ్మ నూకరాజు, జువ్వ మోహనరావు, బాలరాజు, జయరాజు, పి నారాయణ తదితరులు పాల్గోన్నారు.

# లో వోల్టేజ్ సమస్య

- తీరప్రాంత గ్రామాల్లో కరెంట్ కష్టాలు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళన చెందుతున్న ప్రజలు



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించినప్పటికీ సంబంధిత అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రభుత్వ ఆశయానికి అధికారులే గండి కొడుతున్నారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. సంతబొమ్మాళి మండలం తీర ప్రాంత గ్రామాలైన భావనపాడు, సున్నాపల్లి, మేఘవరం, మరువాడ, గెద్దలపాడు, శ్రీ జగన్నాధపురం, ఉమిలాడ, పంచాయతీలో కరెంట్ కష్టాలు తప్పడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా లో వోల్టే సమస్య. అంతేకాకుండా పాడుబడ్డ ట్రాన్స్ఫర్ వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. అలాగే ముఖ్యంగా తీర ప్రాంత గ్రామాల్లో విద్యుత్ మీటర్లు ఎక్కువ ఉన్నప్పటికీ నాణ్యమైన విద్యుత్తు అధికారులు సరఫరా చేయలేకపోతున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే తిత్లి తుఫాను ముందు భావనపాడు గ్రామంలో త్రీ పేజ్ విద్యుత్ సౌకర్యం ఉండేదని, తిత్లి తుఫాను తర్వాత సింగల్ పేజ్ విద్యుత్ సౌకర్యం ఉండడంతో ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతమని , దీనిపై ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, నాయకులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలు నేటి వరకు కొరవయ్యవని ప్రజలు విమర్శిస్తున్నారు . నేతల మారిన విద్యుత్తు సౌకర్యము మారలేదని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య కారణంగానే తీర ప్రాంత గ్రామాల్లో ప్రజలు అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నారని పలువురు మత్స్య కారవాసులు ఆరోపించారు. సింగల్ ఫేస్, లో వోల్టేజ్ కారణంగా ఇంట్లో ఉన్న విద్యుత్ వస్తువులు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా అధికారులు స్పందించి తీరప్రాంత మత్స్యకార గ్రామాల్లో పాడైపోయిన విద్యుత్ స్తంభాలు వైర్లు మార్చి కొత్త వైర్లు, స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు పునరుద్ధరించాలని, భావనపాడు గ్రామంలో త్రీ పేజ్ కరెంటు సౌకర్యము కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గడప గడపకు దువ్వాడ ఎన్నికల ప్రచారం



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్:** సంతబొమ్మాళి మండలం లక్కివలస పంచాయతీ లో గడప గడపకు ఎన్నికల ప్రచారం ను టెక్కలి ని యోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ. శ్రీనివాస్ నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనే క ప్రజాహిత కార్యక్రమాలు, తెలిపారు. ప్రజాహితం కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దువ్వాడ వివరించారు. పార్టీలకు, మతా లకు,కులాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసిపి సర్కార్ కే దక్కిందని దువ్వాడ వివరించారు. .ప్రతి గ్రామంలోనూ మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించి, గ్రామాల రూపు రేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కింద న్నారు. రామ రాజ్యాన్ని తలపించే అద్భుతమైన పరిపాలన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సాకారం అయిందన్నారు. ఈ కార్యక్రమం లో మేఘవరం పంచాయతీ సర్పంచ్ శ్రీరంగం. వీరాస్వామి ,స్థానిక ఎంపీటీసీ సభ్యులు రాజులు ,ఎంపీపీ సభ్యులు మేరుగు. రాజేశ్వరి ,జెడ్పీటీసీ సభ్యులు పాల. వసంత్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు కోత. సతీష్, పేస్ అధ్యక్షులు కెల్లి. జగన్నాయకులు, మండలం లోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు,సచివాలయం కన్వీనర్లు, గృహసారదులు, వివిధ హోదాలలో గల సీనియర్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కా ర్య కర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వంశీకృష్ణ రాకతో పులకించిన శ్రీరంగపురం

**ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దుతానంటూ హామీ**



**విశాఖపట్నం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :** అభిమాన నాయకుడు రాకతో 29వ వార్డు, శ్రీరంగ పురంలో ప్రజలు పూల వర్షం కురిపించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీ కృష్ణకు భారీ విజయం తథ్యమంటూ... క్యాడర్ కేరింతలు కొట్టింది. ఆదివారం శ్రీరంగపురం నుంచి వంశీకృష్ణ శ్రీనివాస్ విశాఖ టీడీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జితో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలను నేరుగా కలిసి గాజు గ్లాస్ గుర్తుపై తనకు ఓటు వేయాలని, ఎంపీగా భరత్ కి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరారు. రానున్న రోజుల్లో దక్షిణ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దానని, ఒక అవకాశం తనకు ఇవ్వాలని స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి టిడిపి జనసేన పార్టీల పెద్దలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీచ్ వాకర్స్‌తో.. ముచ్చట్లు

**వాకింగ్ చేస్తూ ఓట్లను అభ్యర్థించిన**

**తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ**



**విశాఖపట్నం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :** సంక్షేమ సారధి, ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ వాకర్స్ ను అభ్యర్థించారు . ఈ మేరకు ఆదివారం స్థానిక జీవీఎంసీ 20, 21వ వార్డ్ పార్క్ హెూటల్ నుంచి ఆర్కే బీచ్, వై ఎస్ ఆర్ విగ్రహం నుండి ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాల్లో వాకర్స్ పార్కులలో వాకర్స్ ను, సీనియర్ సిటిజన్సును ఆదివారం ఉదయం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి వారితో మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ముప్వల సురేష్ మధుపాడ రవికుమార్, మత్స్యకార వైసిపి నాయకులు గంపల వెంకట రామచంద్ర రావు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

**'వాసుపల్లి'కి మద్దతుగా**

## 39వ వార్డులో "కొల్లి' ప్రచారం

**దద్దిరెల్లిన పద్మనగర్**



**విశాఖపట్నం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :**వైసీపీ మండల(36, 38, 39 వార్డ్స్) అధ్యక్షురాలు, 39వ వార్డు ఇంచార్జ్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ ని గెలిపించాలని కోరుతూ ఆదివారం ఉదయం 39వ వార్డు పరిదిలో పద్మనగర్ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేపట్టారు. తమ ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి లిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొల్లి సింహాచలం కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

### ఆల్కలీన్ మెటల్స్ ను పరిశీలించిన తానం సర్పంచ్



పరవాడ ,ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:మండలంలో గల తానం గ్రామానికి కూత ేవేటు దూరంలో ఉన్న ఆల్కలీన్ మెటల్స్ లో ప్రమాదం జరిగిందన్న విషయం తెలుసుకున్న తానం సర్పంచ్ కన్నూర్ దేవి ఆధ్వర్యంలో ప్రమాదం జరిగిన పరిశ్రమను సందర్శించి ప్రమాదం కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ తో పాటు మాజీ జెడ్పిటిసి పైలా జగన్నాథరావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం పంపిణీ తో పాటు కుటుంబ సభ్యులను పరిశ్రమల యాజమాన్యాలు ఆదుకోవాలని తాము కోరుతున్నామని అన్నారు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్యం అందించి వారికి అన్ని విధాలుగా పరిశ్రమల యాజమాన్యాలు సహాయ సహకారాలు అందించాలని తాము కోరుతున్నామని అన్నారు. ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టి కార్మికులు, ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలపై ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు.

### నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవం ప్రారంభం

అనకాపల్లి, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర మహెూత్సవం ఆదివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. అమ్మవారికి ఆలయ ఈవో బండారి ప్రసాద్ పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేకంగా అలంకారం చేసి జాతర పూజను ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కొత్త అమావాస్య సందర్భంగా బాలాలయంలో సోమవారం అమావాస్య పూజ సందర్భముగా భక్తులకు సాయంత్రం ఐదు గంటల వరకే దర్శనాలు ఉంటాయని, మరల మంగళవారం తెల్లవారు జామున నుండి అమ్మవారి దర్శనాలు తిరిగి ప్రారంభం అవుతాయని ఆలయ అధికారులు ఈ సందర్భంగా భక్తులకు తెలియజేశారు.

# తూర్పున ఫ్యాన్ గాలి హోరు..

**వైసీపీ జెండాలతో దద్దరిల్లింది..!**



**విశాఖపట్నం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :** జై జగన్ నినాదాలతో కార్యకర్తల కేరింతలతో వైఎస్సార్సీపీ జెండా రెపరెపలతో శనివారం సాయంత్రం విశాలాక్షి నగర్, రామాలయం వీధి దద్దరిల్లింది. విశాఖ వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి ముఖ్య అతిధిగా హాజరైన సిద్ధం సభ తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ జగనన్న ఆదేశాలతో కన్న వారింట(విశాఖ)సేవ చేసేందుకు ముందుకు వచ్చానని అన్నారు. విశాఖ పరిపాలన రాజధాని ఐతే ఇక్కడి పిల్లలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయాన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని అటువంటి విశాఖ స్టీల్ ను కాపాడుకుంటామని ఆమె చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీ కరణకుబీజేపీ ప్రయత్నిస్తే టీడీపీ జనసేన పార్టీ లు జట్టుగా విశాఖ ప్రజలను ఓట్లు ఎలా అడుగుతాయని ఆమె ప్రశ్నంచారు. మీ మనసుకు మంచి అనిపిస్తేనే ఓటు వేయండి అని చెప్పిన ధైర్యం జగనన్న కు మాత్రమే ఉందన్నారు. విశాఖ ప్రజలలో పరిపాలనా రాజధాని భావనే లేదని చెబుతున్న కూటమి నేతలను స్థానిక యువకులు గట్టిగా ప్రశ్నించాలని ఆమె కోరారు.

తూర్పు వైసీపీ అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ మాట్లాడుతూ జగనన్న పేద పిల్లల ప్రగతి కోసం ఇంగ్లీష్ మీడియం విద్య ప్రవేశ పెడితే చంద్రబాబు బ్యాచ్ అడ్డుకున్నారని అన్నారు. ఒక్క 9 వ వార్డులో 2670 ఇళ్ళు ఇచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదని అన్నారు, జగనన్న వైద్యాన్ని ప్రజల హక్కుగా మలిచారాని అన్నారు. 45 ఏళ్ళు దాటిన ఆడపడుచులకు ఐదేళ్లలో 75 వేల రూపాయలు ఇచ్చారని అన్నారు. ఈ అయిదేళ్లలో ఒక్క ఆటో సోదరునికి జరిమానా విధించని పాలన జగనన్నదని అన్నారు. పేదల కోసం పని చేస్తున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రజలే వహించాలన్నారు. చంద్రబాబు నాయుడు 14 ఏళ్ళు మోసకారిపాలన చేసి మళ్ళీ సూపర్ సిక్స్ అని మోసం చేసేందుకు వస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, వైస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి, వైసీపీ నాయకులు ముమ్మాన దాసు, కార్పొరేటర్ కోరుకొండ స్వాతి, రామచంద్ర, రాజబాబు, బోనం శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# రాష్ట్రానికి చంద్రబాబు అవసరం

**విశాఖ జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జి**



విశాఖపట్నం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ : రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం అని విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని టీడీపీ పార్టీ లోకి చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరుణ వాళ్ళని కూడా ప్రజలు గమనిస్తున్నారని నేనే పాత్రలోనే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రాష్ట్రంలో కూటమి విజయవంతంగా గెలుస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. పార్టీ లో చేరినవారికి ఎల్లా ఎల్లవేళలా అందుబాటులో ఉంటాము అని అన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న అండగా ఉంటాం అని చెప్పారు. విశాఖ పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. వార్డు అధ్యక్షులు దుర్గా రెడ్డి, పంపాన రాజ్యలక్ష్మి అప్పారావు, వి మంగ వేణి, క్రిష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## యోగా సహ ఉపాధ్యాయ శిక్షణా శిబిరం సేవలు వినియోగించుకోండి.

**- స్వామి రిత్‌దేవ్ జీ, డాక్టర్ విష్ణుమూర్తి**



**అనకాపల్లి, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:** పతంజలి యోగా సమితి హరిద్వార్ పర్యవేక్షణలో(సహ యోగా టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్)జార్జ్ క్లబ్, అనకాపల్లి జిల్లా కేంద్రము ద్వారా నిర్వహించబడుచున్న శిక్షణా తరగతులకు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమ ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథులుగా వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి, పూజ్య స్వామి రిత్‌దేవ్జి పతంజలి యోగ్ పీఠ్, హరిద్వార్, తెలుగు ఉమ్మడి రాష్ట్రాల కోఆర్డినేటర్, పతాంజలి యూత్ ప్రెసిడెంట్ తెలంగాణ, ఆంధ్ర అశోక్ ఆర్య జి, పర్యవేక్షణలో 25 రోజులు శిక్షణ తరగతులు సాధకులు వినియోగించుకోవాలన్నారు. ఉదయం ఒక బ్యాచ్, సాయంత్రం మరో బ్యాచ్ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండు గంటల సమయం ఇందుకు కేటాయిస్తే చాలు అన్నారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ అన్ని వయసుల వారికి ఎన్నో ఆరోగ్య సమస్యల నుంచి కాపాడేది ఒక యోగా మాత్రమే అన్నారు. ప్రధానంగా విద్యార్థులకు జ్ఞాపక శక్తిని పెంపొందించడమే కాకుండా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలకు కూడా ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. యోగాతో ఇమ్యూనిటీ శక్తి పెరిగి ఆరోగ్యంగా జీవించేందుకు కొద్దిపాటి వ్యాయామం అయినా అవసరమని అందుకు ఇదే చక్కటి మార్గమని అన్నారు. మానవ జీవన విధానంలో ఉత్తమమైన ఎంపిక యోగా అని, యోగా ఆయుధం అయితే ఆరోగ్యం నీకు బానిస అవుతుంది అని తెలిపారు. ప్రతిరోజు యోగ సాధన రోజంతా నిన్ను ఉత్సాహంగా ఉండేందుకు, ఉత్తమైన పోషకాహారంతో పాటు మానవ శరీరంలో అనేక రుగ్మతలను తొలగించి ఆరోగ్య ప్రదాయనిగా ఉండవచ్చునన్నారు. శిక్షణ పొందిన వారు ప్రతి ఒక్కరికి మన భారత స్వాభిమాన ట్రస్ట్ పతంజలి వారి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రతి ఒక్కరిని సభ్యులుగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నైపుణ్యత సాధించి శిక్షణ సంబంధిత సర్టిఫికెట్ ఎన్నో రకాలుగా ఉపాధి అవకాశాలకు ఉపయోగపడుతుంది అన్నారు. జిల్లా అధ్యక్షునిగా భిశెట్టి దొరమ్మ నాయుడు పర్యవేక్షణతో జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పెంటకోట సుబ్రహ్మణ్యం,బి ఎస్ ఎం కె జోగి నాయడు, బీమరశెట్టి శ్రీనివాసరావు, జి.మంగయ్య, కొణతాల శివాజీ, కె వి వి సత్యనారాయణ, కాంద్రేగుల చిన్న, కోలాపర్తి కన్నబాబు, ఆళ్ల సూర్య రామకృష్ణ, కొణతాల పెద్ద, మల్ల నరసింగరావు, బుద్ధ సత్యనారాయణ, కర్రి గంగాధర్, వంశీధర్, రోహిణి(మహిళాయోగా), రవణమ్మ, బిశెట్టి లక్ష్మి, పి సత్యనారాయణ, పెంటకోట సత్యనారాయణ, తుమ్మపాల శ్రీ కృష్ణ యోగ బి ఎన్ ఆర్, మాదేటి జగన్, అన్ని ప్రాంతాల యోగ సాధకులతో కలిపి కమిటీ సభ్యులుగా పాల్గొన్నారు

# వైసీపీ ప్రభుత్వంలో యువతకు ప్రాధాన్యత

**పశ్చిమ ఎమ్మెల్యే గా ఎన్నుకోండి మీతోనే ఉంటా**

**వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్**



**విశాఖపట్నం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :**వైసీపీ ప్రభుత్వం యువతకు అండగా ఉంటుందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గాజువాక పారిశ్రామిక ప్రాంతం పరిధిలోని పలు వార్డులకు చెందిన యువతతో ఆడారి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది టీడీపీ కార్యకర్తలు వైసీపీలో చేరారు. వీరందరికి ఆడారి ఆనంద్ కుమార్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి స్వాగతం పలికారు. స్థానిక వార్డు ఇంచార్జ్ పిలక రామ్మోహన్ రెడ్డి , వార్డు అధ్యక్షులు సోమాధుల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం యువతకు ఉద్యోగావకాశాలతో పాటు క్రీడలను ప్రోత్సాహించే విధంగా ఆడుదాం ఆంధ్ర పేరిట రాష్ట్ర ప్రభుత్వం వివిధ క్రీడలు నిరావహించిన విషయం గుర్తు చేసారు. మే నెలలో జరుగుతున్న ఎన్నికల్లో యువత పాల్గొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి విజయం చేకూర్చాలని హితవుపలికారు. నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, తాగు నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. టిడిపి అధినేత చంద్రబాబు కారణంగా వృద్ధులకు పింఛన్ లు అందలేదని అన్నారు. వార్డు వాలంటీర్ లపై టీడీపీ కక్ష కట్టిందని, వారిని ఉగ్రవాదులుగా చూడడం దారుణమన్నారు. టీడీపీ దుష్ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని సూచించారు. రాష్ట్రంలో మళ్ళీ వైసీపీ అధికారంలోకి వస్తే, సంక్షేమ పధకాలన్నీ కొనసాగుతాయని అన్నారు. మరోసారి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలంటే, తనను ఎమ్మెల్యే గా ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. వైసీపీ అభ్యర్థి ఆడారి సోదరి, యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి మాట్లాడుతూ వైసీపీ పాలనతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రజలందరూ వైసీపీ పక్షాన నిలబడి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ని ఎమ్మెల్యే గా విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏ క్యూ జె గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు.



మర్రిపాలెం, మేజర్ న్యూస్: దైవ ప్రసాదిత మైన దివ్య ఖురాన్ గ్రంథం అవతరించిన పవిత్ర మాసం రంజాన్ అని ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి అన్నారు. ఏ క్యూ జె గ్రూప్ అధినేత, రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గాజువాక నియోజక వర్గ ఇంచర్జ్ ఐ హెచ్ ఫరూకి అధ్వర్యంలో ఆదివారం సాయంత్రం అక్కయ్యపాలెం ఐ హెచ్ ఫరూకి కార్యాలయం సమీపంలో వున్న ఎ క్యూ జే గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం ల. సంక్షేమానికి వై యస్ జగన్ ప్రభుత్వం పెద్ద పీట. వేసిందని తెలిపారు. గత టీడీపీ హయాంలో ముస్లిం లకు. ఏ విధమైన ప్రయోజనం చెయ్య కూడలేదని. ఆఖరికి ముస్లిం లకు మంత్రి పదవి ఇవ్వకుండా చంద్రబాబు అన్యాయం చేశారని విమర్శించారు. ముస్లిం లకు 4 శాతం రిజర్వేషన్ రిజర్ లు ఇచ్చి వై యస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో మేలు చేశారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వై ఎస్ ఆర్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, జగనన్న ను మరోసారి ముఖ్యమంత్రి చెయ్యాలని కోరారు. కర్నూలు ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ మాట్లాడుతూ సి ఎ ఎ, ఎన్ అర్ సి లకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి వై యస్ జగన్ ప్రభుత్వం మైనార్టీలకు అండగా నిలిచిందినీ వెల్లడించారు. వై ఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో ముస్లిం లకు లబ్ది చేకురినంత విధంగా మరే సామాజిక వర్గానికి లబ్ది చేకూరలేదని తెలిపారు. వై ఎస్ అర్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం లంతా వై ఎస్ జగన్ మరోసారి సి ఎం కావాలని అల్లాను ప్రార్థించాలనీ కోరారు. వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మెన్ ఖాదర్ బాషా మాట్లాడుతూ చంద్రబాబు ముస్లిం ల సంక్షేమం కోసం ఏనాడు పాటువపడలేదని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిదులు వినియోగించడం తో పాటు ఉప ముఖ్యమంత్రి పలు మంత్రి పదవితో పాటు, చైర్మెన్ పదవులు ఇచ్చి గౌరవించిందని అన్నారు. ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు మాట్లాడుతూమహమ్మద్ ప్రవక్తని ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని జీవితం గడపాలని కోరారు. ఈ ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్.ఏ రెహమాన్, ఉడా చైర్మన్ సనపల చంద్రమౌళి, ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు పేడాడ రమణి కుమారి, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి షేక్ బాబ్జీ,జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి బాబా, వార్డు కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీలో టికెట్ల లొల్లి

ఆనందపురం ఏప్రిల్ 7 మేజర్ న్యూస్:సీట్లు పంపకాలపై బ్రదర్ అనిల్ జోక్యమా.....?ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి చాలా దినస్థితిలోకి చేరుకుంది అప్పటి నుంచి ఇప్పటివరకు బలమైన నాయకుల కొరత పార్టీకి నీడలా వెంటాడుతుంది 2019 సంవత్సరంలో కూడా నేషనల్ కాంగ్రెస్ బలమైన ప్రత్యర్థిగా అధికార పార్టీల ధాటికి నిలబడలేకపోయింది దానికి కారణం మంచి నాయకులు కొరత పార్టీలో స్పష్టంగా కనిపిస్తుందని సీనియర్లు వాదన ఇది ఇలా ఉంటే రాష్ట్ర పిసిసి పగ్గాలు చేపట్టిన వైయస్ షర్మిల రాకతో పార్టీలో కొంతమేర నాయకులకి ఉత్తేజం కనిపిస్తుంది అందర్నీ కలుపుకుంటూ పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు షర్మిళ మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఇంకా పూర్తిగా అసెంబ్లీ అభ్యర్థులను ఖరారు చేయలేకపోయారు దీనికి కారణం ఆశావాహులు పార్టీలో మా కంటే మాకు అన్నట్లుగా వివరిస్తున్నారు దాంతోపాటు షర్మిల భర్త బ్రదర్ అనిల్ కుమార్ అసెంబ్లీ టికెట్ల ఖరారులో చక్రం తిప్పుతున్నారని కొంతమంది నాయకులు వాదన ఇంకా కొంతమంది అయితే పార్టీ కోసం ఇన్నాళ్లుగా కష్టపడుతున్న కూడా అధిష్టానం సరింగా గుర్తించలేదన్నట్లుగా వారి బాధను వెలగకక్కుతున్నారు. ఏదేమైనా సరే నాటి నుండి నేటి వరకు పార్టీలో కష్టపడుతున్న వారికి గుర్తింపు ఇచ్చి నట్లయితే కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని సీనియర్లు ఆశ వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైనా సరే ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీకి కొన్ని సీట్లలోనైనా సరే అభ్యర్థులు విజయం సాధించి అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున గళం విప్పి ప్రజా సమస్యలపై పోరాటం చేయనున్నారని కాంగ్రెస్ పార్టీ దీమా వ్యక్తం చేస్తుంది.

### సిఎం రమేష్‌కి అనకాపల్లి వెలమ సంఘం మద్ధతు



అనకాపల్లి, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్: అనకాపల్లి వెలమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన వెలమ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సిఎం రమేష్ ను ఘనంగా సన్మానించారు. సంఘ పెద్దలు బుద్ధ భూలోక నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి సిఎం రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన అనేక సదుపాయాలు, సంక్షేమ పథకాలు వివరించారు. అలాగే సంఘ పెద్దలు సూచించిన విధంగా తను పనిచేయడానికి సంసిద్ధంగా ఉన్నానన్నారు. మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్ మాట్లాడుతూ సిఎం రమేశ్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంతో మంచి సంబందాలు కలిగిన వ్యక్తి కనుక, సిఎం రమేశ్ గెలుపుతో అనకాపల్లి మరింత అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, ఈర్నే శ్రీరామమూర్తి, పరమేశ్వరావు, కొనతాల చంద్రశేఖర్, బొల్లెం కుసరాజు, పిట్టల రాజు, దాడి రామారావు నాయుడు, చంద్రవాణి, మళ్లాప్రసాదు, శ్రీనివాసరావు, దాడి బుజ్జి, కర్రి సుబ్రమణ్యం, దనుంజయనాయుడు, జగదీశ్, జగన్మోహన్, మురళి, పీలా హరి, కోరిబిల్లి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణ ప్రచారంలో 'రూపాకుల'

**ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నేతలు.**




**విశాఖపట్నం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :** విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్‌డీఏ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రచారంలో బీజేపీ ఏపీ మెడికల్ సెల్ కన్వీనర్ రూపాకుల రవికుమార్ పాల్గొని మద్దతు పలికారు. వంశీకృష్ణ చేపట్టిన ఇంటింటి ప్రచారం బుద్ధవరపు గార్డెన్స్, శ్రీరంగపురం, కృష్ణానగర్, వెంకటేశ్వర నగర్, మహారాణిపేట తదితర ప్రాంతాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా రూపాకుల ఇతర నేతలతో ర్యాలీలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. వంశీకృష్ణకు మహిళలు హారతులు ఇచ్చి నుదుట విజయ తిలకం దిద్ది అపూర్వ స్వాగతం పలికారు . ఎన్ డి ఏ అభ్యర్థి గెలుపు ఏపీకి మలుపు అని జయ కీర్తనలు పలికారు. ప్రచారంలో మహిళాభివృద్ధి కోసం ప్రధాని మోడీ , చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వివరించారు . లకార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా నేతలు శిష్ట శ్రీలక్ష్మి, టి. గిరిజ, అక్కమాంబ, సుశీల , ఎస్.దుతి , డి.మంగవేణి, బీజేపీ మైనార్టీ మోర్చా నేత సీహెచ్ రాజబాబు మరియు బిజెపి 29వ వార్డు అధ్యక్షుడు చంద్రశేఖర్, టిడిపి నేతలు సీఎం రమణ, పల్లా చలపతి, పి. లక్ష్మి , అధిక సంఖ్యలో బిజెపి , టిడిపి , జనసేన నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

### కొత్త అమావాస్య జాతరకు సిద్ధమైన పాట్నూరు నూకాలమ్మతల్లి ఆలయం.



పద్మనాభం,ఏప్రిల్7,మేజర్ న్యూస్: మండలంలో పాట్నూరు గ్రామ ప్రారంభంలో నూకాంబిక చెరువు వద్ద కొలువు దీరిన నూకాలమ్మతల్లి జాతర మహెూత్సవాలు ఈనెల ఎనిమిది,తొమ్మిది తేదీలలో నిర్వహించ నున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఇప్పటికే ఆలయానికి సున్నాలు వేసి ఆకర్షణీయంగా ముస్తాబు చేసారు. అయితే ప్రతి సంవత్సరం కొత్త అమావాస్య సందర్భంగా రెండు రోజులు పాటు జాతర జరగడం పూర్వం నుండి వస్తున్న ఆనవాయితీ. అలాగే సోమవారం గ్రామంలో రథోత్సవంతో పాటు అమ్మవారి అనుపోత్సవం,మంగళవారం ఆలయం వద్ద జాతర జరగనుంది. ఈ జాతరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసారు.